# భారత దేశం అధిగమించాల్సిన సవాళ్ళు

*ముంబై విశ్వవిద్యాలయం పరిధిలోని కె.సి. కాలేజిలో 31.1.2013 నాడు రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారు ఇచ్చిన కె.ఎం. కుంద్నా ని సంస్మరణ ప్రసంగంలోని ముఖ్యాంశాలు*

మనము ఆశా నిరాశలు రెండూ మస్నే కాలంలో నివసిస్తూ ఉన్నాము. మన చుట్టూ ఉన్న నిరాశా జనకమైన వాతావరణం చూస్తే, ప్రజలు కూడా నిరాశ నిస్పృహలకి లోనయ్యే అవకాశం ఉన్నది. కానీ భారత దేశం చాలా హుషారును ప్రదర్శిస్తున్నది. నిరాశా నిస్పృహలను అధిగమించే దిశగా అది ఆశాజనకంగా మారుతున్నది.

మన దేశంలో 60 శాతం మంది జీవనోపాదికోసం వ్యవసాయం చేస్తున్నారు. కానీ వ్యవసాయం దేశ గరిష్ఠ ఉత్పత్తుల్లో 16 శాతం భాగం మాత్రమే కలిగి ఉన్నది. దేశ గరిష్ఠ ఉత్పత్తుల్లో సేవల రంగం యొక్క భాగం 60 శాతంకి చేరుతున్నది. సేవల రంగం పెరుగుదలకు ముఖ్యకారణం ఏమిటంటే అవి ప్రభుత్వ విధానాలపై గానీ, మౌళిక సదుపాయాలపైగానీ ఆధారపడవు. వ్యవసాయ రంగంలో సరైన వుద్యోగావకాశాలు లేకపోవడాన్ని, అక్కడ పెద్ద సంఖ్యలో ఉన్న నిరుద్యోగులను పరిశ్రమలకుగానీ, సేవల రంగం లోనికిగానీ తరలించడం అనేది మనముందున్న అతి ముఖ్యమైన సవాలు.

## రాజకీయాలలో నాణ్యత

పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో రాజకీయాలు దేశంలో ప్రతిఒక్కరినీ ప్రభావితం చేస్తాయి. రాజకీయాలు విధానాలను సూత్రీకరిస్తాయి. విధానాలు దేశ దిశను నిర్ణయిస్తాయి. రాజకీయ శక్తి అపారం. రాజకీయాల్లో ఉన్న వారి స్థాయి, పాలనా యంత్రాంగంపై ప్రజల్లో పెంచుకొన్న ఆశలకు అద్దం పట్టేరకంగా ఉండాలి. భారతదేశం సరికాని పాలనా పద్ధతులతోనే 9 శాతం అభివృద్ధిని సాధించగలిగినప్పుడు, అది సరైన పాలనా పద్ధతులను అవలంభించడం వలన ఇంకా ఎంత సాధించగలదు.

గత రెండు దశాబ్దాలలో భారతదేశం నిర్దుష్ట రూపం కలిగిన రాజకీయ పార్టీలను కోల్పోయింది. ఎన్నో పార్టీలు కుటుంబాల చుట్టూ గుమికూడాయి. కొన్ని రాజకీయ పార్టీల పరిస్థితి అయితే, ఒకే ఒక కులం వారి ప్రజా బలాన్ని సూచిస్తుంది. ఇటువంటి నిర్దుష్ట రూపం లేని పార్టీలలో పార్టీ అంతరంగిక ప్రజాస్వామ్యం కనపడదు. ఉత్తరాదికారం వారసత్వ రూపంలో మారుతుంది. ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్యం

యోగ్యతకలవారి నుండి వారసత్వ ప్రక్రియలోకి దిగాజారడం మనం తరచుగా చూస్తున్నాము. ఇది రాజకీయ ప్రమాణాలను దిగాజారుస్తున్నది. ఒకరి గుర్తింపు ఆధారంగా ఉన్న రాజకీయాలు ముందుకొస్తున్నాయి. సరైన విధానాలు కుల రాజకీయాలకు బలయి పోతున్నాయి. ఇన్నింటి మధ్యా ఇంకా ఆశకి తావున్నది. భారత మధ్యతరగతి జనాభా పెరుగుతున్నది. అభిలాషతో కూడిన వర్గాలు పెరుగుతున్నాయి. ప్రజల్లో ఓపిక నశించింది. ప్రజాభిమతం మాత్రమే రాజకీయాలను సరైన మార్గంలోకి నెట్టగలదు. భారత ప్రజాస్వామ్యం యొక్క నిజమైన శక్తిని మనము చూడగలిగేది నిరూపించుకొన్న యోగ్యత, నీతితత్వం అనేవి కులము, ఇంటిపేరు కంటే ప్రాధాన స్థానాన్ని సంతరించుకోన్నప్పుడే.

## విధాన నిర్ణయాల్లో స్తబ్దత, పేదరిక నిర్మూలన

మంచి పరిపాలనా పద్ధతులను అవలంభించడానికి బలమైన నాయకత్వం అవసరం. విధాన నిర్ణయానికి దృడ నిశ్చయం అవసరం. ఆ నాయకత్వం ప్రజల నమ్మకాన్ని చూరగొనినదిగా ఉండాలి. భారతదేశంలో అమలుచేయదగిన ఆర్థిక విధానాలు ఎక్కువమంది మన్ననలను పొందాల్సి ఉన్నది. మనము వచ్చే దశాబ్దం కంటే ఎక్కువ కాలం 9 శాతం అభివృద్ధిని సాధించాలి. తలపెట్టే 9 శాతం నిరంతర అభివృద్ధిని సాదించడానికి పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకోవాలి, అది ఉద్యోగావకాశాలను పెంపొందిస్తుంది. అది ప్రభుత్వానికి ఎక్కువ ఆదాయాలను కల్పిస్తుంది. పెరిగిన ఆ ఆదాయాన్ని మౌళిక వనరుల అభివృద్ధికి, సాంఘిక కార్యక్రమాలకి వినియోగించ వచ్చు. అది త్వరితగతిన పేదరిక నిర్మూలనకి కూడా తోడ్పడుతుంది. దురదృష్టవశాత్తూ, గత కొన్నేళ్లుగా విధాన స్తబ్దతను ఎదుర్కొంటున్నాము, దానికి తోడు రాజకీయ నాయకత్వం ప్రజాల విశ్వాసాన్ని కోల్పోతున్నది. ఈ పద్ధతిని మార్చాలి. మన పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు, ఆదాయాలు పెంచడంతో సహా, అన్ని సామాజిక లక్ష్యాలను, ఆస్తుల పెంపకానికి తోడ్పడేట్టు ఉండాలి. పాకీపనిలో మానవ ప్రమేయం లేకుండా చూడడం, పూర్తి బలహీనమైన వారి అభ్యున్నతి, ముఖ్యంగా తెగలకు చెందినవారి విషయంలో, ఆరోగ్యం, విద్య, గ్రామాలలో మౌళిక వనరులపై దృష్టి పెంచడం ఇప్పుడున్న సవాళ్ళు.

9 శాతం అభివృద్ధి క్రమాన్ని మనం చేరడం ఎలా?

9 శాతం అభివృద్ధి క్రమాన్ని మనం చేరాలంటే దానికి పటిష్టమైన విధాన నిర్ణయాలు అవసరం. దానికి మనము మౌళిక సదుపాయాలను త్వరితగతిన పెంపొందించాలి. దురదృష్టం ఏమిటంటే విజయవంతమైన

టెలికాం, జాతీయ రహదారుల విభాగాలు అవినీతి ఊబిలో కూరుకుపోయాయి. ఎన్నో పెద్ద పెట్టుబడులను క్రొత్త లైసెన్సుల పేరుతో, పర్యావరణ సంరక్షణ పేరుతో ఆపడం ఆర్థిక వ్యవస్థకు మంచిది కాదు. ఆర్థిక వ్యవస్థ, పర్యావరణ వ్యవస్థలు సహజీవనం చేయాలి. మన పరిశ్రమల శాఖలో సంస్కరణలు త్వరితగతిన చేపట్టాలి. వినియోగదారులు తక్కువ ధరకు దొరికే వస్తువులనే కొనే హయాములో మనము నివసిస్తున్నాము. వస్తువులను తక్కువ ధరకు తయారుచేస్తేనే విజయవంతం కాగలము. దీనికి వడ్డీ రేట్లను సమతుల్యం చేయాలి, మౌళిక సదుపాయాలను పెంపొందించాలి, విద్యుత్ రంగంలో సంస్కరణలను సమర్థవంతంగా అమలు చేయాలి, విద్యుత్, నీరు లాంటి సదుపాయాలు ప్రపంచ ధరలతో పోల్చదగిన ధరల్లో అందుబాటుచేయాలి.

రహదారులు, విమానాశ్రయాలు, ఓడ రేవులు, గ్రామీణ రహదారులపై మనము తలపెట్టిన కార్యక్రమాలకు తగిన ప్రాముఖ్యతను ఇవ్వాలి. భారత దేశం యాత్రా రంగంలో సాధ్యమైనంత సఫలతను సాధించలేదు. యాత్రలకు సంబంధించిన పరిశ్రమలకు తక్కువ పన్నులు, విమానయాన సదుపాయాలను మెరుగుపరచడం, రైల్వే స్టేషన్లు, సరసమైన ధరల్లో హోటలు సదుపాయాలూ అవసరం. వస్తువులను దేశంలోని ఒక చోటు నుండి మరో చోటుకి సులువుగా రవాణాచేసేందుకు అనుమతించాలి. అధిక పన్నులు స్వల్పకాల ప్రయోజనాలను పూరించాగాలవేమోగాని, దీర్ఘకాల ఫలితాలను ఇవ్వజాలవు. పన్నులు అనేవి అణకువగా ఉండాలి, అవి అంతర్జాతీయంగా పోల్చడానికి తగినట్టు ఉండాలి. ఎగుమతులు చేసి, ఎగుమతి పన్నులను సేకరించ వచ్చు. మనము చాలా జయప్రదమైన కథలను కన్నాము. గత కొన్నేళ్ళుగా విద్యా రంగం, ఐ.టి., టెలికాం, ఔషద వ్యవస్థ, వాహనాలు, రహదారులు, పట్టణాలలో ఇండ్లవసతి రంగాలలో సఫలతను సాధించాము. క్రొత్త విధానాలు ఇప్పటి వరకు సాధించిన ప్రగతికి తోడ్పడాలేకాని, అవరోధం కాకూడదు.

## రాజకీయ కూటములతో ఏర్పడ్డ ప్రభుత్వాలు

గొప్ప నాయకుల, పెద్ద మేజరితీల కాలం ఇక లేదు. ఏ పార్టీ కూడా తమంతటతామే గొప్ప మెజారిటీని సంపాదించడం అసంభవం అవుతున్నది. భారత రాజకీయ ప్రక్రియ వికసిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చిన మొదటి రోజుల్లో రాజకీయ కార్యక్రమం దేశ సమైక్యత అనే పెద్ద పుండుకు పరిమితమై ఉండేది. స్వాతంత్ర్య ప్రతిపత్తి అనేది అన్నింటికీ మించిన ఆశయం. జాతీయ స్వాతంత్ర్య ప్రతిపత్తికి ఇక ఎటువంటి బెంగా లేదని తెలిసిన తరువాత ఆర్థికాభివృద్ధి, పేదరిక నిర్మూలన, ప్రాంతీయ అభిలాషలు ప్రాధాన్యతను

సంతరించుకొన్నాయి. సంయుక్త పరిపాలనా విధానం అనే విషయం ప్రాధాన్యతను సంతరించుకొన్నది. సంయుక్త పాలనా విధానం అంటే ఈ రోజు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలతో అధికారాన్ని పంచుకోవడంగా పరిణమించింది. అటువంటి కూటమికి జాతీయ పార్టీ మూలంగా వ్యవహరించ వచ్చు. అటువంటి కూటములకు లోక సభలో ఎక్కువ సీట్లు కలిగిన పార్టీగా కూడా ఉండ వచ్చు. వాటి సఫలతకి రెండు మార్గాలు ఉన్నాయి. వాటిలోని జాతీయ పార్టీలు పెద్ద మనసు చేసుకొని, ప్రాంతీయ పార్టీలకు త్రావును ఇవ్వాలి, అదే విధంగా ప్రాంతీయ పార్టీలు జాతీయ దృక్పదాన్ని రూపొందించుకోవాలి. అటువంటి పొత్తు మాత్రమే సరైన పాలనను ఇవ్వగలుగుతుంది.

## అవినీతి

అవినీతి మన పాలనలో ప్రగతికి ఆటంకంగా పరిణమించింది. అవినీతి పెట్టుబడిదారులను దూరం చేస్తుంది. వారి ఖర్చులను పెంచుతుంది. టెలికాం, జాతీయ రహదారుల రంగాలలో సాధించిన ప్రగతిని అవినీతి దెబ్బతీసింది. బొగ్గు గనుల కేటాయింపుల్లో అవినీతి కారణంగా విద్యుత్ రంగంలో సంక్షోభం ఏర్పడింది. లైసెన్సుల విధానాన్ని రద్దు చేస్తే అవినీతికి తెరపడుతుందనే 1991 వాదన నిజం కాదని రుజువు అయ్యింది. భూమి లావాదేవీలు, కట్టడాలలో లావాదేవీలు, ప్రకృతి వనరుల కేటాయింపులు, గనులు, సారా, ప్రైవేటు రంగంలో విద్యా సంస్థల్లో అవినీతి తారాస్థాయికి చేరింది.

శోచనీయమైన విషయం ఏమిటంటే, స్వాతంత్ర్యం వచ్చి 65 ఏండ్లు గడిచినప్పటికీ రాజకీయ పెట్టుబడులు వెలుగులోకి రాలేదు. లోక్ పాల్, అవినీతి వ్యతిరేక న్యాయాధికారి నియామకాలపై జరిగిన చర్చలో అవినీతి వ్యతిరేక చట్టాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం వెలుగులోకి వచ్చింది. అవినీతి వ్యతిరేక న్యాయాధికారి కొరకు ప్రజలనుండి వత్తిడి ఉన్నప్పటికీ స్వాతంత్ర్య ప్రతిపత్తి కలిగిన, ప్రతిభావంతమైన లోక్ పాల్ ను నియమించే వెసలుబాటు ప్రభుత్వానికి ఉన్నది. కానీ అన్నింటికంటే ముఖ్యమైన విషయం ప్రభుత్వ యంత్రాంగంపై నేరపరిశోధన జరిపే సంస్థలకు స్వాతంత్ర్య ప్రతిపత్తి ఉండాలి. సి.బి.ఐ. నేర పరిశోధనకు ఎంచుకొదగిన సంస్థ. కానీ, అది కేంద్ర ప్రభుత్వ పరిదిలో ఉండరాదు. సి.బి.ఐ. ఎలా నిర్వాహించబడాలి అన్నది కేంద్ర ప్రభుత్వమే నిర్ణయించాలా? ఈ విషయంలో పార్లమెంటు సెలెక్ట్ కమిటీ ప్రతిపాదనల ఆధారంగా కేంద్ర మంత్రివర్గం తయారుచేసిన చివరి చిత్తు ప్రతిపై నేను చాలా విలువైన మార్పులను సూచించాను. సి.బి.ఐ. ఉన్నతాదికారి పదవీ విరమణ తరువాత ప్రభుత్వోద్యోగాల్లో పునరావాసానికి అర్హులు కారాదు. అటువంటప్పుడే సి.బి.ఐ. భయం, భక్తులకి అతీతంగా పనిచేయ

గలుగుతుంది. పరిశోధన జరుపుతున్న అధికారిని లోక్ పాల్ అనుమతి లేకుండా మధ్యంతరంగా బదిలీ చేయడానికి వీలులేకుండా ఉండాలి. ఆరోపణకు లోనైన ప్రభుత్వాధికారికి లోక్ పాల్ విచారణకి ముందే ముందస్తు నోటీసులు జారీ చేయరాదు. అటువంటిది చేస్తే ఆరోపణకు లోనైన ప్రభుత్వాధికారి దానికి తగిన ఆధారాలను విచ్ఛిన్నం చేసే అవకాశం ఉన్నది. మత ప్రాతిపదికపై లోక్ పాల్ నియామకాల రిసర్వేషన్లు రాజ్యాంగ పరిధిలో లేవు.

## న్యాయమైన, నీతి పూరితమైన సమాజం స్థాపించాలి

కులం, మతం ఆధారంగా జరిగే సామాజిక ఉద్రిక్తతలను తగ్గించడంగానీ అంతం చేయడంగానీ జరగాలి. అన్ని వర్గాల మధ్య పరస్పర చర్చలు కొనసాగుతూనే ఉండాలి. వివిధ వర్గాల సంబంధాలపై మాట్లాడేప్పుడు కట్టుబాటులో  ఉండడం అవసరం. దయతో, సముచితంగా ఉండడం సమాజం పరిపక్వతకి ప్రమాణం. ఇటీవల జరిగిన సాముహిక అత్యాచారం సమాజం యొక్క మనోభావాన్ని కుదిపేసింది. మహిళలు పీడనకు గురికాదగిన వస్తువుగానే చూడబడుతున్నారు. ఆ సంఘటనలో ప్రవర్తనలో మృగ లక్షణాలను గుర్తుచేస్తున్నాయి. దానిలో పౌర లక్షణాలు లోపించాయి.

వెనుకబడ్డ కులాలు, తరగతుల వారు ఇంకా సరైన జీవనానికి నోచుకోలేదు. వారిని మనతో సమానంగా తీసుకెళ్ళే ప్రయత్నం చేయాలి. రిసర్వేషన్లు అనేవి పేదరిక నిర్మూలన కొరకు ఉద్దేశించినవి. అది చారిత్రాత్మకంగా వారికి జరిగిన అన్యాయాన్ని తిరగవ్రాసే ప్రయత్నం మాత్రమే.

వాక్స్వాతంత్ర్యాన్ని ఒర్వలేకపోవడం అనేది క్రొత్తగా ఉనికిలోకి వచ్చిన ధోరణి. ఒక ప్రసంగానికో లేక సినిమాకో వ్యతిరేకించడం ద్వారా సమాజాన్ని బెదిరించడాన్ని సహించరాదు. అదేవిధంగా ప్రజా జీవనంలో ఉన్నవారు వారి మాటలను ఆచితూచి వాడడం, ఉద్రేకపరిచేవిధంగా లేకుండా చూడడం అవసరం. కొన్ని కులాల వారికి ఎక్కువ అవినీతిని అంటకట్టడం, లేక ఆ ప్రవర్తన సమానత్వానికి ప్రతీకగా పేర్కొనడాన్ని నేను సమ్మతించను. వాక్స్వాతంత్ర్యాన్ని కాపాడడం అవసరం, కానీ ఆ హక్కును వినియోగించు కొనేప్పుడు రాజ్యాంగంలో పేర్కొన్న పరిమితులను గుర్తుపెట్టుకోవాలి.

## తీవ్రవాదం, తిరుగుబాట్లు

దేశం లోపల, బయట నుండి వచ్చే తిరుగుబాటు దాడులను భారతదేశం ఎదుర్కొన్నది.

దేశ విభజన జరిగిన సమయం నుండి కాశ్మీరు పాకిస్తాను యొక్క కార్యాచరణలో భాగంగా ఉన్నది. కాశ్మీరు భారత దేశంలో భాగం అనే విషయాన్ని పాకిస్తాన్ అంగీకరించడానికి సిద్ధంగా లేదు. కొన్నిసార్లు యుద్ధానికి పాల్పడి, గత రెండు దశాబ్దాలుగా దేశం బయట నుండి తిరుగుబాట్లను సృష్టించేందుకు పాల్పడుతున్నది. గత కొన్నేళ్లుగా మన దేశంలోనే స్థావరాలు ఏర్పరచి తీవ్రవాదం, తిరుగుబాటు చర్యలకు పాల్పడుతున్నది.

దేశ సరిహద్దులను పునఃపరిశీలించే కాలం చెల్లిపోయిందని పాకిస్తాన్ గుర్తించాలి. భారత దేశం వైపు కోపంగా చూడడం మాని, తమ దేశంలో పెరుగుతున్న సమస్యలను పరిష్కరించే విషయంపై దృష్టి సారించే యత్నం చేయాలి. భారత పార్లమెంటుపై దాడి, ముంబైలో 26/11 దాడి, ఇటీవల భారత సైనికులను శిరస్ఛేదనం చేయడం లాంటి ఉద్రిక్తతను పెంచే చర్యలు పాకిస్తాన్ లోని ప్రభుత్వ సంస్థల చేష్టలే. ఇపుడు పాకిస్థాన్ కి సైన్యం, ఐ.ఎస్.ఐ., పౌర ప్రభుత్వం, ఉగ్రవాదకూటములు, అన్నీ ఉన్నాయి, అవన్నీ వాటి స్వాతంత్ర్య ధోరణిలో వాటి కార్యక్రమాలను నిర్వర్తిస్తూ ఉంటాయి. యు.ఎస్ కానీ, భారత దేశం కానీ పాకిస్తానుతో చర్చలకు దిగాలంటే తీవ్రవాదాన్ని ఆ దేశం యొక్క విధానంగా అవలంబించడం మానేసిన తరువాత అది సాధ్యం. పాకిస్తాన్ తన ఉగ్రరూపాన్ని విడనాడి, జాగ్రత్తను పెంపొందించుకొని, పౌర ప్రభుత్వం యొక్క ప్రాబల్యాన్ని పెంచుకొని, ఉగ్రవాదాన్ని దేశ పరంగాను, ఇతరత్రాను విడనాడితేనే మనదేశం పాకిస్తానుతో సత్సంబంధాలు పెంపొందించే అవకాశం ఉంటుంది.

కాశ్మీరు భారత దేశంలో ఒక భాగమని పాకిస్తాన్ గుర్తించాలి. కాశ్మీరు యొక్క రాజ్యాంగ గుణగణాలను, భారత దేశం లోని ఇతర భాగాలతో దానికున్న సంబంధాలను గుర్తించడంలో మనము కొన్ని చారిత్రాత్మక తప్పిదాలను చేశాము. కానీ, ఇప్పుడు ఉగ్రవాదం, విచ్ఛిన్న వాదాలకు వ్యతిరేకంగా పోరాడడంలో భాగంగా మనం కాశ్మీరు ప్రజల వైపు నిలబడడం అవసరం. అభిలాషతో కూడిన కాశ్మీరీ యువకుల సంఖ్య పెరుగుతుండడం విశేషం. మన విధానాలు ప్రజలకి మద్దతుగాను, విచ్ఛిన్నవాదులకు వ్యతిరేకంగాను ఉండాలి.

మావోఇస్టుల తిరుగుబాటు విధానం భారత దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద సవాలు. దేశం ముఖ్య భాగాలలోని దాదాపు 200 జిల్లల్లో వారి ప్రభావం ఉన్నది. తెగలు నివసిస్తున ప్రాంతాలలో వారి ప్రభావం ఇంకా ఎక్కువగా ఉన్నది. భారత ఆర్థిక వనరులపై మొదటి హక్కు తెగల వారికి చెందాలి. ఆ ప్రాంతాలు ఇతర ప్రాంతాలకంటే అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలని మనకు తెలిసిందే. కానీ, మావోఇస్టులు చొరబడ్డ ఈ ప్రాంతాలలో ప్రవేశించడానికి భూగర్భ పేలుడు పదార్థాలను, ఆయుధాలను తొలగించాలి. మావోఇస్టులు

సంఘ సంస్కర్తలేమీ కారు. మావోఇజం అనేది పేదరిక నిర్మూలన పథకం కాదు. మావోఇజం భారత పార్లమెంటరీ వ్యవస్థను మట్టపెట్టేందుకు ఉద్దేశించిన ఒక ప్రయత్నం. మావోఇస్టులు వాడే దాదాపు అన్ని ఆయుధాలు భారత రక్షణ దళాల నుండి పొందినవే. మావోఇస్టు ప్రాంతాలను వారి ప్రాబల్యం నుండి తప్పించడానికి అభివృద్ధి, రక్షణ సమ్మేళనంతో కూడిన ప్రణాళికను చేపట్టాలి.

## జనాభాను ఒక వనరుగా పరిగణించాలి

భారత దేశం ఎక్కువ యువక జనాభా కలిగిన దేశం. దాని వలన వచ్చే లబ్ది దానంతటదే వస్తుందని ఊరకుంటే సరిపోదు. అభివృద్ధి చెందిన దేశాలు ప్రజా కొరతతో సతమతమవుతున్నారు. వారి ఆర్థిక వ్యవస్థను నడపడం తరుగుతున్న జనాభా వల్ల సాధ్యంకాదు. పెరుగుతున్న మధ్యతరగతి జనాభాతో, అభిలాషతో కూడిన జనాభాతో, పెరుగుతున్న విద్యావంతులు, నాణ్యమైన పనివారితో మనము అవసరాలకి మించిన నిపుణులను తయారుచేస్తున్నాము. అభివృద్ధి చెందిన దేశాలకు వారి అవసరం ఉన్నది. అలా మనకు పెరుగుతున్న జనాభాను ఆర్థక వనరుగా ఉపయోగించుకొనే అవకాశం ఉన్నది. మనకి అభివృద్ధి చెందిన దేశాలకి జనాభాలో ఉన్న వ్యత్యాసం దీనికి తోడ్పడుతున్నది.

## భారతదేశం ఒక సున్నితమైన శక్తి

భారత దేశం యొక్క నాగరకత, చరిత్ర, సంస్కృతి, జనాభా, ప్రవాసీయులు, వాటితోకలిపి దేశానికి చిహ్నాలుగా మిగిలిన ఆటలు, సంగీతం, సినిమా, సాహిత్యం, దేశం సున్నిత రాష్ట్రంగా ఎదిగే అవకాశాన్ని సూచిస్తూ ఉన్నాయి.

సమయం కొరత వలన మనకున్న సమస్యల్లో కొన్నింటినే ఇక్కడ ప్రస్తావించాను. ఈ పతకాలన్నింటినీ అమలు చేస్తూ, అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తే, మనము మన నిరాశను అధిగమించి ఆశాజనకమైన పరిస్తితులను చేరేందుకు ఎంతోకాలం పట్టదు.

***